ఘనంగా గణతంత్ర దినోత్సవం

జిల్లావ్యాప్తంగా ఆదివారం గణతంత్ర దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో, పాఠశాలల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


భువనగిరి : కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ప్రజా ప్రతినిధులు, నాయకులు


భువనగిరి : బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జెండావిష్కరణలో పాల్గొన్న పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి


యాదగిరి కొండపై జాతీయ జెండా ఎగురవేస్తున్న ఆలయ ఈఓ


చౌటుప్పల్ : జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఆర్డీఓ శేఖర్‌రెడ్డి


భూదాన్‌పోచంపల్లి :తహసీల్దార్ కార్యాలయంలో..


మోత్కూరు : తహసీల్దార్ కార్యాలయంలో..


రామన్నపేట : తహసీల్దార్ కార్యాలయంలో ..


భువనగిరి : జిల్లా గ్రంథాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే


యాదగిరిగుట్ట : కాంగ్రెస్ కార్యాలయంలో..


రాజాపేటలోని వివేకానంద సెంటర్‌లో..


ఆత్మకూరు(ఎం) : తహసీల్దార్ కార్యాలయంలో..


మోటకొండూర్‌లో..


సంస్థాన్ నారాయణపురం : బీజేపీ కార్యాలయంలో..


బొమ్మలరామారం : తహసీల్దార్ కార్యాలయంలో జెండావిష్కరిస్తున్న తహసీల్దార్ శ్రీనివాసరావు


బీబీనగర్ : తహసీల్దార్ కార్యాలయంలో..


గుండాలలో..


వలిగొండ : జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి


అడ్డగూడూరు : తహసీల్దార్ కార్యాలయంలో..


ఆలేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో..


భువనగిరి : బీజేపీ జిల్లా కార్యాలయంలో..


యాదగిరిగుట్ట ఎంపీడీఓ కార్యాలయంలో..


యాదగిరిగుట్ట మున్సిపల్ కార్యాలయంలో..


భువనగిరిటౌన్ : సీపీఐ జిల్లా కార్యాలయంలో..


భువనగిరి : మున్సిపల్ కార్యాలయంలో..


మోత్కూరు : మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న కమిషనర్ సి.శ్రీకాంత్


భూదాన్‌పోచంపల్లి : జాతీయ జెండావిష్కరణ చేస్తున్న మున్సిపల్ కమిషనర్


చౌటుప్పల్ : జాతీయ జెండా ఎగురవేస్తున్న బీజేపీ పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన

క్లుప్తంగా

మున్సిపల్ పాలకవర్గానికి సన్మానం


మున్సిపల్ చైర్‌పర్సన్‌ను సన్మానిస్తున్న కమిషనర్, కౌన్సిలర్లు

భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం మున్సిపల్ పాలకవర్గం వీడ్కోలు సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు దారెడ్డి మంజుల వేణురెడ్డి, సుర్కంటిజ్యోతి రంగారెడ్డి, పెద్దల చక్రపాణి, కర్నాటి రవీందర్, గుండు మధు, సామల మల్లారెడ్డి, భోగ భానుమతివిష్ణు, మోటె రజితరాజు, కుడికాల అఖిలబలరాం, దేవరాయ కుమార్, కోఆప్షన్‌సభ్యులు జల్లి నర్సింహ, సుస్రత్‌షరీఫ్, సయ్యద్ అజ్జు, రావుల లావణ్య శ్రీనివాస్‌లను మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్‌నాయక్ శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఈలు శ్రీనివాస్, రాములు, సీనియర్ అసిస్టెంట్ ఆదిత్య, రాజేశ్ పాల్గొన్నారు.

మున్సిపల్ కౌన్సిలర్‌కు..

చౌటుప్పల్ : చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబును ఆదివారం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు బోదుల నర్సింహ, జయమ్మ, సంపూర్ణ, పారిజాత ఉన్నారు.

కార్మిక సంఘం భవనం ప్రారంభం


భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లక్కారంలో నూతనంగా నిర్మించిన వీరాంజనేయ భవన నిర్మాణ కార్మిక సంఘం భవనాన్ని ఆదివారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్, మాజీ సర్పంచ్ పాశం సంజయ్‌బాబు, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, నాయకులు పబ్బు రాజు, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, మొగుదాల రమేష్, గుండెబోయిన ఐలయ్య, గోపనబోయిన మహేష్, సుక్క యాదయ్య పాల్గొన్నారు.

మత్స్యగిరి ఆలయంలో ప్రత్యేక పూజలు


ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డిని సన్మానిస్తున్న వేద పండితులు

వలిగొండ : మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని ఆదివారం ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, బద్దం పుల్లారెడ్డి, సామ రాంరెడ్డి పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన గ్లోబల్ ఆస్పత్రి సహకారంతో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో చౌటుప్పల్ చేనేత సహకార సంఘం పర్సన్ ఇన్‌చార్జ్ కందగట్ల భిక్షపతి, మాజీ ఎంపీపీ చిక్క నర్సింహ, మాజీ మార్కెట్ చైర్మన్ బడుగు మాణిక్యం, యువజన సంఘం అధ్యక్షుడు గోశిక వినయ్‌కుమార్ , శ్రీనివాస్, యశ్వంత్, మల్లికార్జున్, రాజు, చాణక్య, క్రాంతి, శ్రావణ్, పవన్, ప్రభాకర్, రవీందర్, శ్రీశైలం, కృష్ణ పలువురు నాయకులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించాలి

అడ్డగూడూరు : యువత క్రీడల్లో రాణించాలని తహసీల్దార్ శేషగిరి రావు అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 2016–17 ఎస్సెస్సీ బ్యాచ్ ఆధ్వర్యంలో కత్తుల లింగరాజు యాదవ్ జ్ఞాపకార్థంగా నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను ఆదివారం తహసీల్దార్ శేషగిరి రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి కృష్ణయ్య, ఎంపీడీఓ శంకరయ్య, ఏఎస్‌ఐ ఈశ్వరయ్య, గూడెపు పాండు పూలపల్లి సోమిరెడ్డి, సందీప్ రెడ్డి, రమేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

యాదగిరిగుట్ట రూరల్: క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని డీసీపీ రాజేష్ చంద్ర అన్నారు. యాదగిరిగుట్ట పోలీస్, జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ట్రాఫిక్ సీఐ ఝలగొండ కృష్ణ, పట్టణ సీఐ రమేష్, రూరల్ సీఐ కొండల్ రావు, శేషగిరిరావు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా


దళిత సంఘాల నాయకులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

భువనగిరిటౌన్ : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో డాక్టర్ అంబేద్కర్ ఫొటో పెట్టకపోవడంతో దళిత సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటం లేకుండా జాతీయ జెండాను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఎగరవేయడంపై ఆగ్రహం వ్యక్త ం చేశారు. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ధర్నా చేస్తున్న వారిని పోలీసులు అరెస్ట్ చేసి పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సమచారం అందుకున్న బీఆర్ఎస్, బీజేపీ నాయకలు పోలీస్ స్టేషన్‌కు చేరుకుని పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణశాఖ ఏవీ కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షులు రత్నపురం బాలరాం, నాయకులు జనగాం

గౌరవ వేతనం చెల్లించాలి

భువనగిరి: రేషన్ డీలర్లకు గౌరవ వేతనం చెల్లించాలని కోరుతూ రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఏలగల రాజయ్య ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖమంత్రికి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో సంఘం గౌరవ అధ్యక్షుడు మన్నె యాదగిరి,భువనగిరి మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు గంగాదేవి మహేష్,గణేష్ పాల్గొన్నారు.

ఎక్స్‌గ్రేషియా అందజేత

రామన్నపేట : మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన పలువురు రైతులు ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబాలకు మదర్‌డెయిరీ నుంచి మంజూరైన ఎక్స్‌గ్రేషియాను ఆదివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు సింగనబోయిన సత్యనారాయణ, డైరెక్టర్లు కేస వెంకటేశం, గర్దాసు దామోదర్, కొలగాని పాండు, శ్రీశైలం, సింగనబోయిన అశోక్, గోర్ల సత్యనారాయణ, పగుడాల రవిశంకర్, కవిత, సుజాత పాల్గొన్నారు.

నిష్పక్షపాతంగా టెండర్లు నిర్వహించాలి

యాదగిరిగుట్ట: నిష్పక్షపాతంగా టెండర్లు నిర్వహించాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ అన్నారు. యాదగిరిగుట్ట బీజేపీ పట్టణ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రంలో ఎమ్మెల్యే అనుచరులకే దుకాణాలను కేటాయిస్తున్నారని విమర్శించారు. మల్లికార్జున ట్రేడర్స్ పేరుతో ఒక కంపెనీ ఏర్పాటు చేసి, ఎమ్మెల్యే అనుచరులకు టెండర్లు వచ్చేలా ఈఓ ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. బంగారు తాపడం కోసం వచ్చి న బంగారం, నగదుపై అధికారులు శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో బెదిదే అశోక్, మందోజు నరేష్, బందారపు మల్లేశం, బుచ్చిబాబు, పలుగుల సురేష్, శ్యాం కుమార్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

సాగునీరు అందించాలి

రాజాపేట : మండలానికి సాగు జలాలు అందించాలని కోరుతూ జల సాధన సమితి జేఏసీ కన్వీనర్ జశ్వంత్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తిరుమలేష్, నాయకులు ఆడెపు శ్రీశైలం, గాండ్ల నర్సింగరావు, శ్రీను తదితరులుఅ పాల్గొన్నారు.

కందుల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి


కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూరు : కందుల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మోత్కూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ జ్యోతి, మార్కెట్ చైర్మన్ నూనెముంతల విమల, వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, డైరెక్టర్లు శ్రీనివాస్‌రెడ్డి, సమీరొద్దిన్, జగన్, వెంకటేశ్వర్లు, రవి, చిత్తలూరి సోమయ్య సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, సీఈఓ వరలక్ష్మి, డైరెక్టర్లు లక్ష్మీనర్సింహా రెడ్డి, ముత్యాలు, నాయకులు సోమిరెడ్డి, రామచంద్రు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

చౌటుప్పల్ రూరల్: మండలంలోని చిన్నకొండూర్ గ్రామానికి చెందిన తీగుళ్ల భాను అనారోగ్యంతో బాధపడుతున్నాడు. తీగుళ్ల భానును ఆదివారం ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి పరామర్శించారు. రూ.2లక్షల ఆర్థికసాయం అందిస్తానని హామీ ఇచ్చారు.

చలో ఢిల్లీని జయప్రదం చేయాలి

భువనగిరి : వచ్చే నెల 6,7తేదీల్లో నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చే యాల ని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోదీరాందేవ్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించనున్న కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరు కావాలన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తాం

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట రూరల్: పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందజేస్తామని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని సైదాపురం గ్రామంలో రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో నాలుగు పథకాలకు సంబంధించిన అర్హులకు ప్రొసిడింగ్ కాపీలు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, ఎంపీడీఓ నవీన్‌కుమార్, ఎంపీవో సలీం, తహసీల్దార్ దేశ్యానాయక్, డీటీ నర్సింహారావు, ఏఓ సుధారాణి, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, దుంబాల వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కానుగు బాలరాజ్ గౌడ్, మాజీ సర్పంచ్ బీర్ల శంకర్, శిఖ ఉపేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గడీల పాలన కాదు..ప్రజా పాలన

ఆత్మకూరు(ఎం): రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందని.. గతంలో మాదిరిగా గడీపాలన కాదని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. ఆదివారం మండలంలోని తిమ్మాపురంలో ప్రభుత్వ ప్రవేశపెట్టిన నాలు సంక్షేమ పథకాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఐబీ డీఈ సునిల్ ప్రసాద్, మండల ప్రత్యేక అధికారి రాజారామ్, ఎంపీడీఓ రాములు నాయక్, మాజీ ఎంపీపీ తండ మంగమ్మ, మాజీ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, ఏఓ అపర్ణ, ఏపీఓ బి. రమేష్, మాజీ సర్పంచ్ రాంరెడ్డి పాల్గొన్నారు.

అధికారులను సస్పెండ్ చేయాలి

తిమ్మాపురం గ్రామంలో అనర్హులను లబ్ధిదారులుగా ఎంపిక చేసిన అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ పలువురు గ్రామస్తులు ఆదివారం గ్రామ పంచాయతి కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఒక ఇంట్లో ఇద్దరు, ముగ్గరికి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులుగా ఎంపిక చేశారని అధికారులను నిలదీశారు. పోలీసులు జోక్యం చేసుకుని సర్దిచెప్ప


యాదగిరిగుట్ట రూరల్ : లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలు ఇస్తున్న విప్ అయిలయ్య

డంతో ధర్నాను విరమించారు.

రామన్నపేట : పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఆదివారం మండలంలోని ఉత్తటూరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి రాఘవరెడ్డి మార్కెట్ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సంద్యాల భిక్షంరెడ్డి, తహసీల్దార్ లాల్‌బహదూర్, ఎంపీడీఓ బి.యాకుబ్ నాయక్, ఎంపీఓ రవూఫ్ అలీ, ఏపీఓ పి.వెంకన్న, ఏపీఎం రాంప్రసాద్, ఆర్ఐ శోభారాణి, గంగుల వెంకటరాజిరెడ్డి, మాజీసర్పంచ్‌లు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

భూదాన్‌పోచంపల్లి : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అడిషనల్ కలెక్టర్ గంగాధర్ అన్నారు. ఆదివారం మండలంలోని వంకమామిడి గ్రామంలో సంక్షేమ పథకాల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలు అందజేశారు. కార్యక్రమంలో డీపీఓ, మండల ప్రత్యేకాధికారిణి సునంద, ఎంపీడీఓ భాస్కర్, ఇన్‌చార్జ్ తహసీల్దార్ నాగేశ్వర్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్, మధుసూదన్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మోహన్‌రెడ్డి, నర్సింహా రెడ్డి, మాజీ సర్పంచ్ బొడిగె శంకరయ్య, జింక జంగయ్య, అనిరెడ్డి జగన్ రెడ్డి, ధన్‌రాజ్, కాసుల బాలకృష్ణ, చెక్క జంగయ్య,


రామన్నపేట : లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

శివకుమార్ పాల్గొన్నారు.

భువనగిరి : మండలంలోని బండసోమారం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలను ఆదివారం ప్రారంభించారు. పథకాలకు ఎంపికైన లబ్ధిదారులకు జెడ్పీ సీఈవో శోభరాణి ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, తహసీల్దార్ కళ్యాణ్, ఏడీ మల్లేష్, ఎంపీఓ దినాకర్, ప్రత్యేకాధికారి శ్యాంసుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిలివేరు బాలరాజు గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని బూర్గుపల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు నూతన పథకాలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శ్యాంసుందర్, తహసీల్దార్ దామోదర్, ఎంపీడీఓ నాగవేణి, ఎంపీఓ కృష్ణ, ఏఓ పద్మజ, ప్రత్యేకాధికారి సాయిచైతన్య, కార్యదర్శి జ్యోతి పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని బూర్జుబావి గ్రామంలో సంక్షేమ పథకాల లబ్ధిదారులకు ఆదివారం ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి, తహసీల్దార్ జలకుమారి, పంచాయతీ కార్యదర్శి నూరుద్దిన్, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం గౌడ్, మోత్కూరు మార్కెట్ కమిటీ చైర్మన్ విమలవెంకటేశ్వర్లు, డీసీసీ అధ్యక్షుడు సంజీవరెడ్డి పాల్గొన్నారు.

బీబీనగర్: ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఆదివారం రుద్రవెల్లి గ్రామంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సుభాషిణి, తహసీల్దార్ శ్రీధర్, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని బోయిన్‌పల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నాలుగు సంక్షేమ పథకాల లబ్ధిదారులకు ఆదివారం ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జ్యోతి కుమార్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బైసు రాజేష్, ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీవో దుర్గేశ్వరి, ఏపీఓ శ్రీలక్ష్మి, సూపరింటెండెంట్ గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని కోతుల పురం గ్రామంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలు సంక్షేమ పథకాల లబ్ధిదారులకు ఆదివారం ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జయశ్రీ, ఎంపీడీఓ ప్రమోద్ కుమార్, తహసీల్దార్ కృష్ణ, ఏఎ వర్షితరెడ్డి, ఏపీఓ ప్రశాంతి పాల్గొన్నారు.

అడ్డగూడూరు : ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాల ప్రారంభోత్సవానికి పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికై న మండలంలోని మానాయికుంట గ్రామంలో సంక్షేమ పథకాల లబ్ధిదారులకు ఆదివారం ఎంపీడీఓ శంకరయ్య ప్రొసీడింగ్ కాపీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి కృష్ణ ,తహసీల్దార్ శేషగిరి రావు. ఏఓ పాండురంగాచారి, ఎంపీఓ ప్రేమలత, డిప్యూటీ తహసీల్దార్ సత్యానారాయణ పాల్గొన్నారు.

మోటకొండూర్: మండలంలోని కదిరేణిగూడెం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు పథకాల లబ్ధిదారులకు ఆదివారం ప్రొసీడింగ్‌పత్రాలు అందజేశారు కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డీసీఓ శ్రీధర్, ఆలేరు మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్ పచ్చిమట్ల మదార్‌గౌడ్, తహసీల్దార్ శాంతిలాల్, ఎంపీడీఓ ఇందిర పాల్గొన్నారు.